**SET – 4**

**Series : TYM/C**

**Code No. 57**

**Roll No.** | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నపత్రంలో **8** అచ్చయిన పుటలు ఉన్నాయా తనిఖీ చేసుకోండి.
- ఈ ప్రశ్నపత్రంలో కుడి పక్కన ఇచ్చిన కోడ్ నెంబరును సమాధాన పత్రంలో తప్పకుండా రాయాలి.
- ఈ ప్రశ్నా పత్రంలో **16** ప్రశ్నలు ఉన్నాయా తనిఖీ చేసుకోండి.
- **జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.**
- ప్రశ్నపత్రాన్ని చదవడానికి 15 నిమిషాలను కేటాయించారు. ప్రశ్నపత్రం 10.15 గంటలకు ఇస్తారు. విద్యార్థులు 10.15 నుంచి 10.30 వరకు ప్రశ్నాపత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ సమయంలో జవాబులురాయకూడదు.
- Please check that this question paper contains **8** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **16** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minutes time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this

# తెలుగు తెలంగాణ

# TELUGU TELANGANA

*సమయం : **3** గంటలు]* *[మొత్తం మార్కులు : **80***

*Time allowed : **3** hours]* *[Maximum marks : **80***

*The Question Paper will be divided into **four** sections :*

| | | | |
|---|---|---|---|
| Section A | : | Reading Comprehension | **10** marks |
| Section B | : | Writing | **14** marks |
| Section C | : | Grammar | **24** marks |
| Section D | : | Literature | **32** marks |

విభాగం – ఎ (10 మార్కులు)

1. ఈ క్రింది గద్యాంశాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి. **5 × 2 = 10**

సిరులు పండే నేలలకు సాగునీటిని, ప్రాణికోటికి తాగునీటిని అందిస్తున్న భారతీయ నదులు ఇప్పుడు తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయి. నానాటికి క్షీణించిపోతున్నాయి. జనాభా ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడం, అభివృద్ధి పేరిట సాగుతున్న విధ్వంసం జీవనదులు కుంచించుకు పోవడానికి ఒక కారణమైతే, యథేచ్ఛగా సాగుతున్న అడవుల నరికివేత మరో ప్రధాన కారణం. రాబోయే పదిహేను ఏళ్ళల్లో మనిషి మనుగడకు అవసరమైన నీటిలో కేవలం ఏభైశాతం మాత్రమే లభ్యమవుతుందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. రాబోయే ఇరవై ఏళ్ళలో అన్ని జీవనదులు కేవలం వర్షాకాలంలో మాత్రమే ప్రవహిస్తాయని అంచనా. దేశంలోని ఇరవైఐదు శాతం భూభాగం ఎడారిగా మారిపోతుంది. మరి ఈ నదుల సంరక్షణ ఎలా ?

నిపుణుల సలహామేరకు ఉత్తర భారతంలోని బ్రహ్మపుత్ర, గంగ వంటి జీవనదుల నీటిని దక్షిణ భారతానికి మళ్ళించడం ద్వారా ఉత్తరాదిన వరదల బెడదను నివారించవచ్చు, నీటి సమస్యనూ తీర్చవచ్చు, నదికి రెండువైపులా కిలోమీటరు పొడవున వృక్ష సంపదను పెంపొందించాలి. నదులు కలుషితం కాకుండా పారిశ్రామిక వ్యర్థాలు నదుల్లోకి వెళ్ళకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే కలుషితమైన నీటిని ప్రక్షాళన చేయాలి. జాతికి బహుళ ప్రయోజనాలు అందజేయగల నదుల అనుసంధానాన్ని కార్యరూపంలోకి తీసుకురావాలి. భవిష్యత్‌తరాల నీటి అవసరాలు తీర్చడానికి నదుల అనుసంధానమే పరిష్కార మార్గం.

**ప్రశ్నలు :**

(i) రాబోయే ఇరవై ఏళ్ళలో జీవనదులు ఏకాలంలో ప్రవహిస్తాయని అంచనావేస్తున్నారు ?

(అ) ఎండాకాలం (ఆ) వానాకాలం (ఇ) చలికాలం (ఈ) అన్ని కాలాలలోను

(ii) దేశంలోని ఎంత శాతం భూభాగం ఎడారిగా మారిపోతుంది ?

(అ) పదిహేను శాతం (ఆ) ఇరవై శాతం

(ఇ) ఏభై శాతం (ఈ) ఇరవై ఐదు శాతం

(iii) నదులు ఎండిపోకుండా ఉండాలంటే వృక్ష సంపదను ఎక్కడ పెంచాలి ?

(అ) నదికి రెండువైపులా (ఆ) నగరాల మధ్యలో

(ఇ) సముద్ర తీరంలో (ఈ) కొండలపైన

(iv) నీటి అవసరాలు తీర్చడానికి పరిష్కార మార్గం

(అ) సముద్రం నీటిని వాడటం (ఆ) చెరువుల అనుసంధానం

(ఇ) నదుల అనుసంధానం (ఈ) నదులను సముద్రంలోకి వదలటం

(v) ఉత్తరాదిన వరదల బెడదను ఎలా నివారించ వచ్చు ?

(అ) జీవ నదుల నీటిని దక్షిణ భారతానికి మళ్ళించడం ద్వారా

(ఆ) దక్షిణ భారత నదుల నీటిని ఉత్తరాదికి మళ్ళించడం ద్వారా

(ఇ) కలుషితమైన నీటిని ప్రక్షాళన చేయటం ద్వారా

(ఈ) వ్యర్థ జలాన్ని నదులలో కలపడం ద్వారా

## విభాగం – బి (14 మార్కులు)

2. క్రింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1 × 6 = 6**

వృద్ధుల ప్రాధాన్యతను తెలుపుతూ, వారి అభిప్రాయాలను గౌరవిస్తూ, నేటి సమాజంలో వృద్ధులపట్ల ప్రజల వైఖరి ఎలా ఉండాలని నీవు ఆశిస్తున్నావో తెలుపుతూ 'ప్రజావాణి' దిన పత్రిక సంపాదకునికి జవహర్ నగర్, జగిత్యాల, మహబూబ్‌నగర్ జిల్లా నుండి అశోక్ రాసినట్లుగా లేఖ రాయండి.

3. నీ పేరు శ్రీకాంత్, నలందా విద్యాలయం, నల్గొండలో చదువుతున్నావు. అక్టోబరు పదవ తేదీన నీ నాయకత్వంలో మీ పాఠశాల క్రికెట్ జట్టు జిల్లా స్థాయి పోటీలలో గెలిచి, రాష్ట్ర స్థాయిలో ఆడటానికి అర్హత సంపాదించింది. రాష్ట్రస్థాయిలో గెలవడానికి నీమనసులో వేసుకొన్న ప్రణాళికను ఆరోజు నీ మనోభావాలను నూరు పదాలలో దినచర్య రూపంలో రాయుము. **1 × 4 = 4**

4. నీ పేరు శేఖర్, సంగారెడ్డి లోని శ్రీవాణి విద్యాలయంలో చదువుతున్నావు. కింది విషయాలను ఆధారంగా చేసుకొని దినపత్రికకు ఒక వార్తా నివేదిక నూరు పదాలలో తయారు చేయుము. **1 × 4 = 4**

నవంబరు 14 నుండి 20 వరకు ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు – వారం రోజులు వివిధ ముద్రణాలయాల పుస్తక ప్రదర్శన – చివరి రోజున విద్యాశాఖ మంత్రి అధ్యక్షతన సభ – గ్రంథాల ప్రాముఖ్యతను వివరించిన ప్రధానోపాధ్యాయులు - "ఉత్తమ పౌరులు కావాలంటే ఉత్తమ గ్రంథాలు చదవాలి" అనే అంశంపై వక్తృత్వపోటీ - పాల్గొనిన మండల పాఠశాల విద్యార్థులు శ్రీరామకృష్ణ ముద్రణాలయం వారు విజేతలకు బహుమతి ప్రదానం.

విభాగం – సి (24 మార్కులు)

5. క్రింది పద్యపాదానికి గణ విభజన చేసి, దిగువ నీయబడిన ప్రశ్నలకు క్రిందగల జవాబులలో సరైన దానిని ఎన్నుకుని రాయండి. **3 × 1 = 3**

నిరయ స్వర్గము లాత్మగైకొనక తానిర్వాణ మూర్తైన యీ

(i) పై పద్యపాదంలో గల గణాలు ఏవి ?

(అ) భ, ర, న, భ, భ, ర, వ (ఆ) మ, స, జ, స, త, త, గ

(ఇ) స, భ, ర, న, మ, య, వ (ఈ) న, జ, భ, జ, జ, జ, ర

(ii) పై పద్యపాదం లో యతిమైత్రి ఎన్నో అక్షరము ?

(అ) 14 వ అక్షరం (ఆ) 13 వ అక్షరం

(ఇ) 12 వ అక్షరం (ఈ) 11 వ అక్షరం

(iii) పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందినది ?

(అ) శార్దూలం (ఆ) ఉత్పలమాల

(ఇ) చంపకమాల (ఈ) మత్తేభం

6. క్రింది ప్రశ్నల దిగువ ఇచ్చిన జవాబులలో సరైన జవాబును ఎంచుకుని రాయండి. **3 × 1 = 3**

(i) ఉల్లాసంబట్టలేక ఒకటే చెప్పుక పోతుండడు వసదాగిన పిట్టోలె – ఇందులోని అలంకారం

(అ) అతిశయోక్త్యలంకారము (ఆ) ఉపమాలంకారం

(ఇ) అర్థాంతరన్యాసాలంకారం (ఈ) క్రమాలంకారము

(ii) క్రమాలంకారానికి ఉదాహరణ

(అ) కోడి రామమూర్తి భీముడి వలె బలవంతుడు.

(ఆ) రాజు తాటిచెట్టంత పొడవున్నాడు.

(ఇ) రాధ, గీత పాటల పోటీలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు.

(ఈ) ఆ ఊరి మేడ మీద నిలబడి చుక్కలు అందుకోవచ్చు.

(iii) అతిశయోక్తి అలంకార లక్షణం

(అ) రమ్యమగు పోలికను చెప్పుట.

(ఆ) సమర్థించవలసిన అర్థాన్ని సమర్థించుట.

(ఇ) క్రమి కాన్వయమును తెలుపుట.

(ఈ) చెప్పవలసిన దానికన్న ఎక్కువ చేసి చెప్పుట.

7. ప్రశ్నల దిగువ ఇచ్చిన జవాబులలో సరైన దానిని ఎన్నుకొని రాయండి. **3 × 1 = 3**

(i) "దశ కంఠుడు" – ఏ సమాసం?

(అ) ద్వంద్వ (ఆ) ద్విగు

(ఇ) బహువ్రీహి (ఈ) రూపక

(ii) ఉభయ పదార్థ ప్రాధాన్యత గలది

(అ) ద్విగు (ఆ) ద్వంద్వ

(ఇ) రూపక (ఈ) బహువ్రీహి

(iii) క్రింది వానిలో రూపక సమాసానికి ఉదాహరణ ?

(అ) ధైర్య సాహసములు (ఆ) సప్త స్వరములు

(ఇ) వీణాపాణి (ఈ) జ్ఞాన జ్యోతులు

8. కింది ప్రశ్నల దిగువనిచ్చిన జవాబులలో సరైన దానిని ఎన్నుకుని రాయండి. **6 × 1 = 6**

(i) అచ్చున కామ్రేడితము పరంబగునపుడు సంధి తఱచుగానగు. దీనికి ఉదాహరణ.

(అ) చిట్టచివర (ఆ) చెచ్చెర

(ఇ) ఓహోహో (ఈ) ఊరూరన్

(ii) "సముద్రపు నురుగు" – ఇది ఏ సంధికి ఉదాహరణ ?

(అ) పుంప్వాదేశ – సమానాధికరణము (ఆ) పుంప్వాదేశ –వ్యధీకరణము

(ఇ) పుంప్వాదేశ – వైకల్పికము (ఈ) పుంప్వాదేశ –బహుళము

(iii) కొను, తిను, మను, చను, విను, పడు – వీటిని ఏమంటారు ?

(అ) ఏమ్యాదులు (ఆ) కడాదులు

(ఇ) పడ్వాదులు (ఈ) పేదాదులు

(iv) 'అయ్యాదిమ శక్తి' ఏ సూత్ర ప్రకారం ఏర్పడింది ?

(అ) యణాదేశ త్రిక సంధులు (ఆ) త్రిక సంధి

(ఇ) యడాగమ సంధి (ఈ) యడాగమ త్రిక సంధులు

(v) ద్విరుక్తటకార సంధి ఏయే శబ్దములపై జరుగుతుంది ?

(అ) అవి, ఇవి (ఆ) మిట్లు, తునియలు

(ఇ) పేద, బీద (ఈ) కుఱు, కడు

(vi) 'మీరుదలరు' ఏ సూత్ర ప్రకారం ఈ సంధి జరిగినది ?

(అ) ఈ కార్యము కళలగు క్రియలమీద సహితము కానంబడియెడి

(ఆ) ప్రథమ మీది పురుషములకు గసడదవలు బహుళముగానగు

(ఇ) తెనుగుల మీది సాంస్కృతిక పరుషములకు గసడదవలు రావు

(ఈ) ద్వంద్వంబునంబదంబుపై పరుషములకు గసడదవలగు

9. ఈ క్రింది వాక్యాలలోని పర్యాయ పదాలను గుర్తించి రాయండి. **3 × 1 = 3**

(i) రైతు శ్రమించి తన పొలంలో బంగారం పండించి పుత్తడి బొమ్మలాంటి తన కూతురికి ఘనంగా వివాహం చేసాడు.

(ii) త్యాగానికి అనురాగానికి పేరు పొందిన మగువ లేని రంగమే లేదు. మహిళలను హింసించే వారు శిక్షార్హులు.

(iii) అనర్థాలకు మూలం ఆగ్రహం, క్రోధాన్ని జయించినవారు మహనీయులౌతారని పెద్దల మాట.

10. కింది జాతీయాలలో **రెండింటికి** అర్థాలు రాసి, సొంత వాక్య ప్రయోగం చేయండి. **2 × 2 = 4**

(i) ఆటపట్టు

(ii) వెన్నతో పెట్టిన విద్య

(iii) తృణప్రాయం

(iv) కొంగు బంగారం

11. కింది సామెతలలో **రెండింటికి** అర్థాలు రాయండి. **2 × 1 = 2**

(i) పిట్ట కొంచెం కూత ఘనం.

(ii) చవి ఎరిగిన కుక్క చావగొట్టినా పోదు.

(iii) అందరూ అందలమెక్కితే మోసేవారెవరు.

(iv) పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం.

## విభాగం – డి **(32 మార్కులు)**

12. క్రింది ప్రశ్నలలో **రెండింటికి నూరేసి** పదాలలో సమాధానాలు రాయండి. **2 × 3 = 6**

(i) "ఎంత చెడ్డగని, ఎంత బాగా బతికినగాని ఇంకోణి ఆసరతోటి మంది భుజాలెక్కి నడవకుండ పయినం సాగితే సాలు" అన్న అక్క మాటల్లో అంతర్యం ఏమై ఉంటుంది ?

(ii) సామల సదాశివగారు కప్పగంతుల లక్ష్మణ శాస్త్రిగారిని గురుస్థానీయులుగా ఎందుకు భావించారో వివరించండి.

(iii) 'సంపాదకీయాలు సమకాలీన అంశాలను ప్రతిబింబిస్తాయి', దీనిని సమర్థిస్తూ రాయండి.

(iv) గోలకొండ పట్టణం అందచందాలు, వైభవం, విశిష్టత గూర్చి విశ్లేషించండి.

13. క్రింది ప్రశ్నలలో **మూడింటికి అరవైయేసి** పదాలలో సమాధానాలు రాయండి. **3 × 2 = 6**

(i) సామల సదాశివగారి రచనా శైలిని ప్రశంసిస్తూ రాయండి.

(ii) నాటి తెలంగాణలో కూడ తెలుగు ఉచ్ఛస్థితిలో ఉందని ఎలా చెప్పగలరు ?

(iii) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును జాతి చరిత్రలో ఒక అద్భుతమైన ఘట్టంగా ఎందుకు అనుకొంటున్నారు ?

(iv) అక్కడక్కడ నక్కలు అదునుగాస్తున్న జాడలు కనబడ్తున్నవి. అంటే మీకేం అర్థమయ్యింది ?

14. క్రింది పద్యాలలో **ఒక దానికి** ప్రతిపదార్థం రాయండి. **1 × 6 = 6**

(i) నీయొడిలోన పెంచితివి నిండుగ కోటి తెలుంగు కుర్రలన్ !
ప్రాయము వచ్చినంతనే కృపాణము లిచ్చితి, యుద్ధమాడి వా
ర్జేయ భుజాబలమ్ము దరిసింప జగమ్ము, నవాబుతో సవాల్
చేయుమటంటి; వీ తెలుగు రేగడిలో జిగి మెండు మాతరో !

(ii) వేద పురాణ శాస్త్ర పదవీ నదవీయసియైన పెద్ద ము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా ! యిటు రమ్మని పిల్చె హస్తసం
జ్ఞాదర లీల రత్నఖచితాభరణంబులు ఘల్లు ఘల్లనన్

15. క్రింది ప్రశ్నలలో **రెండింటికి, నూరేసి** పదాలలో సమాధానాలు రాయండి. **2 × 3 = 6**

(i) 'దానశీలము' పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

(ii) మిత్రుని సహాయం ఎన్ని విధాలుగా ఉంటుంది ?

(iii) మనుషులు పదుగురు కూడితే ఒక ఊరవుతుంది అని "సి.నా.రే." ఎందుకు అని ఉంటాడు ?

(iv) నగర జీవితం లోని ప్రతికూల అంశాలను కఠినంగా వర్ణించడంలో కవి అలిశెట్టి ప్రభాకర్ ఆంతర్యం ఏమిటి ?

16. క్రింది ప్రశ్నలలో **రెండింటికి, నూట ఇరవైయేసి** పదాలలో సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(i) రామ–లక్ష్మణులు విశ్వామిత్రుని యాగాన్ని రక్షించిన విధానమెట్టిది ?

(ii) రామ–సుగ్రీవుల మైత్రిని గురించి రాయండి.

(iii) రామాయణం ఆధారంగా అన్నదమ్ముల అనుబంధాన్ని విశ్లేషించండి.

(iv) మారీచుని సాయంతో రావణుడు సీతను అపహరించిన వృత్తాంతాన్ని రాయండి.